www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | బుధవారం | 27 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :04 వేల : 5.00

## రైతు పండుగ కార్యక్రమంలో అధికారులు

## ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలి



**- మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : ఈనెల 28 , 29 , 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు నిర్వహించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి 7 గంటలు పనిచేయాలని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజానర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణా రావు లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్లపై నేడు సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్.పి లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా మిగతా 2 లో..

## సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్ సీఎం అయ్యారన్న జగ్గారెడ్డి

- ఉమ్మడి రాష్ట్రం ఉంటే కాంగ్రెస్ లేదా టీడీపీ అధికారంలో ఉండేవని వ్యాఖ్య
- కేటీఆర్ వయస్సు ఎంత, ఆయన శక్తి ఎంత అని ఆగ్రహం




హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ముందుండటం వల్లే 2014, 2018లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు అవకాశం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని గుర్తుంచుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రమే ఉంటే కాంగ్రెస్ లేదా టీడీపీ అధికారంలో ఉండి ఉండేవన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకలిస్తామని కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు కేటీఆర్ వయస్సు ఎంత? ఆయన శక్తి ఎంత? కాంగ్రెస్ మర్రిచెట్టు వేరు నుంచి వచ్చిన మొక్కే కేసీఆర్ అన్నారు. కేటీఆర్ తన వయస్సుకు మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వ్యూహాల ముందు, కాంగ్రెస్ పార్టీ ముందు ఆయన వయస్సు, శక్తి ఎంత అన్నారు. కాంగ్రెస్ వయస్సు 140 సంవత్సరాలు అయితే కేటీఆర్ వయస్సు 53 కావొచ్చు అన్నారు.

## రాహుల్ గాంధీకి బ్రిటన్ పౌరసత్వం...

## ఈ అంశాన్ని పరిశీలిస్తున్నామన్న కేంద్రం

- భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేత పిటిషన్
- స్పందన తెలియజేయాలని కేంద్రానికి అలహాబాద్ హైకోర్టు ఆదేశం
- డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలన్న హైకోర్టు



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన పౌరసత్వం అంశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, కాబట్టి ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని పిటిషన్ దాఖలైంది. బీజేపీ నేత, న్యాయవాది విఘ్నేష్ శిశిర్ అలహాబాద్ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. ఆయన పౌరసత్వం అంశంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. పిటిషనర్ శిశిర్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీకి భారత్‌తో పాటు యూకేలో పౌరసత్వం ఉందనేందుకు ఆధారాలు లభించాయన్నారు. ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. భారత చట్టాల ప్రకారం ఒక పౌరుడికి భారత్‌తో పాటు మరో దేశంలో పౌరసత్వం ఉండకూడదని గుర్తు చేశారు. అలా ఉంటే ఒక దేశ పౌరసత్వం రద్దవుతుందన్నారు. ఈ క్రమంలో రాహుల్ పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం రద్దు చేస్తుందని భావిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలని ఆగ్రహం



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : హాస్టళ్లలో కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హెచ్చరించారని, కానీ అవన్నీ వట్టి మాటలేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఇంకెంతమంది విద్యార్థులు ఆసుపత్రి పాలవ్వాలి? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానివి మాటలే తప్ప చేతలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. వాంకిడిలో వందమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్?కు గురై పది రోజులు కూడా గడవలేదని, ఇప్పుడు మళ్లీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిసిందన్నారు. 30 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ... కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం మాటలు నీటి మూటలే అయ్యాయన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం రోజున... సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

- రాజ్యాంగ స్పూర్తిని కొనసాగిస్తూ పాలన చేయాలని కేటీఆర్ సూచన
- లేదంటే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరిక
- దొడ్డిదారిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని మండిపాటు
- తెలంగాణను పోలీసు రాజ్యంగా మార్చారని విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నియంతృత్వ ధోరణి వదిలేయాలని ఆ లేఖలో సూచించారు. రాజ్యాంగస్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజాస్వామ్య పాలన చేయాలన్నారు. లేదంటే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. రాజ్యాంగ దినోత్సవం రోజున ఈ లేఖ ద్వారా మీ రాజ్యాంగ వ్యతిరేక పాలనను తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. పౌరుల హక్కులను కాలరాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, స్ఫూర్తిని పూర్తిగా ఉల్లంఘిస్తోందని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకత కారణంగా రాష్ట్రంలోని అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఒక్కసారైనా గౌరవించకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా దొడ్డిదారిన ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు కూడా నామినేటెడ్ పదవులు ఇస్తున్నారని విమర్శించారు. ప్రాథమిక హక్కు అయిన ప్రసంగ స్వేచ్ఛను తొక్కిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించినా కేసులు పెడుతున్నారని, మీడియా ప్రతినిధులపై కూడా దాడులు, తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో పోలీసుల వేధింపులు ఎన్నడూ లేనంతగా పెరిగాయని ఆ లేఖలో ఆరోపించారు. మీ పాలనలో తెలంగాణ ఒక పోలీస్ రాజ్యంగా మారిపోయిందని ముఖ్యమంత్రిని ఉద్దేశించి రాసిన లేఖలో పేర్కొన్నారు. మీ కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తిగా పాలనలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. మీ నిర్ణయాలతో మీ సోదరులు క్విడ్ ప్రోకో విధానంలో లబ్ధి పొందుతున్నారని ఆ లేఖలో కేటీఆర్ రాసుకొచ్చారు. హైడ్రా మరో రాజ్యాంగేతర శక్తి అని మండిపడ్డారు. మార్పు అనే నినాదంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రజలు ఆ మార్పు ఏమిటో గుర్తించారన్నారు. మీ రాజ్యాంగ వ్యతిరేక, అసమర్థ పాలనను అన్ని వర్గాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవం రోజున, రాజ్యాంగ పరిపాలనను పునరుద్ధరించాలని ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రజలకిచ్చిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి గౌరవం చూపించేలా రాజ్యాంగ హక్కులను, స్ఫూర్తిని కాపాడుతూ ప్రజలకు పరిపాలన అందించాలన్నారు. నియంతృత్వ విధానంతో రాజ్యాంగ వ్యతిరేక పాలన కొనసాగిస్తే ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# రైతు పండుగ కార్యక్రమంలో అధికారులు

## ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి** అధిక మొత్తం నిధులు కేటాయించిందని, ముఖ్యంగా రైతు రుణ మాఫీ తో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుండి 30 వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు. ఈనెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుంద ని మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారని, ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గా తాను ప్రారంభిస్తానని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తుమ్మల చెప్పారు. రెండోరోజైన 29 న మహబూబ్ నగర్ జిల్లాయేతర ప్రాంతాలనుండి రైతులు హాజరవుతారని, 30 న రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు. మొదటి రెండు రోజులు ప్రతీ రోజు 5000 మంది రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 30 వ తేదీన సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ మూడు రోజులు రైతు సదస్సు వేదికపై ఆదర్శ రైతులచే ప్రసంగాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాధలపై వీడియో ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ఒక్కొక్క పంటకు సంబంధించి ఒక్కొక్క ఆదర్శ రైతును గుర్తించి వారి అనుభవాలు ఈ ల ద్వారా లైవ్ ప్రసారం చేయాలని వ్యవసాయ శాఖా మంత్రి ఆదేశించారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు కు వాహనాల పార్కింగ్, ట్రాఫిక్, స్టాళ్ళ ఏర్పాటు, రైతులకు అవగాహన తదితర కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కె.దామోధర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు డా. శ్రీహరి, మేఘా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీ కృష్ణ, పర్ణీక రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జిఏడి కార్యదర్శి రఘునందన్, టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

---

# భూసేకరణ త్వరగా చేస్తే పనులు చేపడతాం

# రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ

- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన తెలంగాణ సీఎం
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం కావాలన్న సీఎం
- నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్న రామ్మోహన్ నాయుడు



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో భూసేకరణ ఎంత త్వరగా పూర్తైతే అంత త్వరగా ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపడతామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు కేంద్రమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్ విమానాశ్రయ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. స్పందించిన కేంద్రమంత్రి... భూసేకరణ ఎంత వేగంగా చేపడితే అంత త్వరగా విమానాశ్రయ నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లోనూ విమానాశ్రయ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఆయా ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డితో పలు విమానాశ్రయ నిర్మాణాలు, స్థలాలపై చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా వరంగల్ విమానాశ్రయం త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. ఒక తెలుగువాడిగా తనకు అవకాశం ఉన్నందున... ఏపీతో పాటు తెలంగాణను సరిసమానంగా చూస్తానని, ఎక్కడ విమానాశ్రయాలు అవసరమో చూస్తామన్నారు. రెండు రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.

---

# నిత్య విద్యార్థి.... డిగ్రీల్లో అర్ధ సెంచరీ

### - డాక్టర్ కర్రి రామారెడ్డి ఘనత.. తాజాగా 13 కోర్సుల్లో ఉత్తీర్ణత



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 25 : ఒకటి.. రెండు డిగ్రీలు చేయాలంటేనే మనం చాలా కష్టంగా ఫీలవుతాం. కొంతమంది మరింత కష్టపడి 5-10 డిగ్రీలు సాధిస్తారు. అయితే.. రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు, డాక్టర్ కర్రి రామారెడ్డి మాత్రం డిగ్రీల్లో అర్ధ సెంచరీ మార్కు అందుకున్నారు. వైద్య వృత్తిలో చాలా బిజీగా ఉన్నా.. నిత్య విద్యార్థిలా చదువు కొనసాగిస్తున్న ఆయన సోమవారం 50 డిగ్రీల మార్కు చేరుకున్నారు. 72 ఏళ్ల వయసులో తాజాగా 13 కోర్సులు పూర్తిచేసిన రామారెడ్డి అందులో ఆరు కోర్సుల్లో టాపర్‌గా నిలిచారు. రాజమహేంద్రవరం దానవాయిపేట మానస ఆస్పత్రిలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఇప్పటి వరకూ 50 డిగ్రీలు పూర్తి చేసినట్టు తెలిపారు. చదవడం అంటే తనకు ఎంతో ఇష్టమని, నేర్చుకోవాలనే తపన ఉంటే డిగ్రీలు సాధించడం పెద్ద కష్టమేమీ కాదని అన్నారు. మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ.. విభిన్న రంగాల్లో ఇన్ని డిగ్రీలు చేయడం మామూలు విషయం కాదన్నారు. నిరంతర విద్యాప్రయాణానికి రామారెడ్డి ప్రేరణగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గురుప్రసాద్, ఓలేటి సత్యనారాయణ, పీవీఏఎస.కృష్ణారావు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు అద్వాన్నంగా మారాయి

-దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.
- అందోల్ నియోజకవర్గం లో 30 కోట్లతో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన.
- రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పునర్నిర్మాణం పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.
- కుల గణన పూర్తి కావస్తున్నది. త్వరలో ప్రభుత్వానికి నివేదిక.
- చలికాలం దృష్ట్యా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలి.
- విద్యార్థులకు బ్లాంకెట్లు, స్వేటర్ల పంపిణీకి చర్యలు.
- విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది.



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్ల మరమ్మత్తులు లేక రాష్ట్రంలో రోడ్లన్నీ అద్వాన్నంగా తయారయ్యాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గంలో సుమారు 30 కోట్లతో వివిధ రోడ్డు పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రోడ్లు మరమత్తు పనులు చేపట్టకపోవడం తో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణ పనుల్లో ఉందన్నారు. అందులో నియోజకవర్గంలో మంగళవారం రూ .30 కోట్లతో వివిధ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. మంగళవారం పుల్కల్ మండలం కోడూరు ఎక్స్ రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, డాకుర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, రోళ్ల పహాడ్ గేట్ నుండి గ్రామం వరకు కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కులగనున కార్యక్రమం పూర్తికావస్తుందన్నారు. సామాజిక ఇంటింటి సర్వే పూర్తికాగానే ప్రభుత్వం నీకు నివేదిక అందజేయున్నట్లు తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు మేస్చార్జీలు పెంచిందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్, ఎస్ ఈ జగదీశ్, ఆర్ డి ఓ పాండు, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## పట్నం నరేందర్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



హైదరాబాద్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరో కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. గత నెల బొంరాస్‌పేట పోలీసులు కేసు నమోదు చేసినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశముందని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. బొంరాస్‌పేట పోలీసులు నమోదు చేసిన కేసులో పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడం లేదని వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

---

# ఏ హామీని ఆపేది లేదని డీకే శివకుమార్ స్పష్టీకరణ




కర్ణాటక,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : నిధుల కొరత కారణంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన కొన్ని హామీలను నిలిపేయాలని బహిరంగ సమావేశంలోనే ఓ కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే... ముఖ్యమంత్రిని కోరారు. నిధుల కొరత... హామీలను నిలిపేయాలంటూ సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా కోరడాన్ని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా పరిగణించారు. ఆ ఎమ్మెల్యేకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. గ్యారెంటీలని నిలిపేయబోమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయనగర ఎమ్మెల్యే హెచ్ఆర్ గవియప్ప కొన్ని హామీలను నిలిపేయాలని సీఎంను కోరారు. ఎన్నికల హామీల కారణంగా ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఆర్థిక భారంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. అవసరం లేని రెండు మూడు హామీలను రద్దు చేయాలని సీఎంను కోరుతున్నానని బహిరంగంగానే విజ్ఞప్తి చేశారు. హామీలను రద్దు చేస్తే అప్పుడు ప్రజలకు కనీసం ఇళ్లనైనా ఇవ్వగలమన్నారు. అయితే ఈ నిర్ణయాన్ని సీఎంకే వదిలేస్తున్నామన్నారు. హామీలను అమలు చేయడం కోసం ఎక్కడెక్కడి నుంచో రూ.40 వేల కోట్లు తీసుకొచ్చామన్నారు. ఏ హామీ సాధ్యమైతే దానిని నెరవేరుస్తున్నామన్నారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సీఎం పనులు చేస్తున్నట్లు చెప్పారు. కాబట్టి మనమంతా సీఎంకు అండగా ఉండాలన్నారు. అయితే, పార్టీకి చెందిన ఎమ్మెల్యే గవియప్ప వాదనతో ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ విభేదించారు. తమ ప్రభుత్వం ఏ హామీ విషయంలోనూ వెనక్కిపోదని స్పష్టం చేశారు. హామీలు రద్దు చేయాలన్న పార్టీ ఎమ్మెల్యేకు షోకాజ్ నోటీసు జారీ చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం మాత్రం హామీలకు కట్టుబడి ఉందన్నారు.

# నాయి బ్రాహ్మణుల నూతన కమిటీ ఎన్నిక



హత్నూర,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో మంగళవారం నాయి బ్రాహ్మణుల సమావేశం నిర్వహించారు. నాయి బ్రాహ్మణుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే ఐక్య కార్యచరణ అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నూతన నాయి బ్రాహ్మణుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ఎల్లేష్, మండల అధ్యక్షులుగా రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన వీరేశం, ఉపాధ్యక్షులుగా కోనంపేట కు చెందిన రాములు, ప్రధాన కార్యదర్శిగా కాసాల గ్రామానికి చెందిన లింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిక్షపతి, కోశాధికారిగా లక్ష్మణ్, ఉప కోశాధికారి వీరస్వామి, ముఖ్య సలహాదారులుగా నరసింహులు, వెంకటయ్య, కార్యదర్శి దుర్గయ్య, వెంకటేష్, మహేష్, కార్యనిర్వాహకులుగా అనిల్, రమేష్ రాజేష్, సలహాదారులుగా నరేందర్, యదులు, నరేష్, నర్సింలు, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పథకాలను నాయి బ్రాహ్మణులకు వర్తించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



హత్నూర,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : హత్నూర మండలం వడ్డేపల్లి, గుండ్ల మాచునూర్ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి భారతరాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ రాజ్, హత్నూర మండలం తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం. స్వేచ్ఛ. మానవత్వం. అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949. నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా.ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం.రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ. రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారతదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్. యాదగిరి. నాగరాజు మహేష్. ప్రవీణ్. సుదర్శన్. యాదగిరి. శంకర్. విక్రమ్. కుమార్. సత్యనారాయణ. శ్రీనివాస్. రవీందర్, రామకృష్ణ, శ్రీశైలం, మహేష్, లింగరాజు,సాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29 దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**- సంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దేవీప్రసాద్**





సంగారెడ్డి,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా దేవి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి దేవి ప్రసాద్ మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ గారి అధ్వర్యంలో , బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశంలో నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు గారు , మాజి జిల్లా పరిషద్ చైర్మన్ జైపాల్ రెడ్డి గారు , అంధోల్ మాజి శాసనసభ్యులు క్రాంతి గారు , నారాయణఖేడ్ మాజి శాసనసభ్యులు భూపాల్ రెడ్డి గారు,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారు, తదనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని ముద్ర వేసిన మహానాయకులు కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29, 2009న కేసీఆర్ గారు చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దామన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం. కాబట్టి ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ గారు తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ,ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి , జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి గ్రామంలో ట్రేని ఐఏఎస్ ఐపీస్ అధికారులు పర్యటన



కొండాపూర్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : మల్లెపల్లి గ్రామంలో రెడీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు మంగళవారం పర్యటన చేసారు. రైతుల ఇంటికి వెళ్లి వారు వేసే పంటల వివరాలు అడిగి తీసుకొన్నారు. మరియు స్వయం సంఘాల ద్వారా తీసుకొన్న లోన్స్ వారి ఇంటికి వెళ్లి వారు చేసే వ్యాపారం చూడటం జరిగింది. ఉపాధి హామీ పతకం ద్వారా ఈరోజు పనుల జాతర లో భాగంగా క్యాటిల్ షెడ్ పనులు ప్రారంభం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది .అలాగే పాఠశాలకు వెళ్లి మధ్యాహ్నం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. మహిళసంగాలు మరియు అంగన్వాడీ వారి ఆధ్వర్యంలో గ్రామ నక్షా వేసి వారికి చూయించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ట్రేని అధికారులు సచిన్ చౌబే, మేనగా, దీక్ష, నిఖిల్, భారద్వాజ్ మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ, డిప్యూటీ తీసిల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి, ఏ పి ఓ, టి ఏ పంచాయతీ సెక్రటరీ కటకం శ్రీనివాస్, విఓ లీడర్స్ సత్య, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 75 వ రాజ్యాంగ దినోత్సవం వేడుక





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 267 ( మెతుకు సీమ న్యూస్) : అంబెడ్కర్ స్టడీ సర్కిల్ లో 75 వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎస్పీ రూపేష్ గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు, పోటీ పరీక్షల కన్వీనర్ కె. కృష్ణ కుమార్ మరియు యస్సి ఎస్టీ మానిటరింగ్ మెంబెర్ దుర్గాప్రసాద్ అంబెడ్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్, గౌరవ పెద్దలు కోటయ్య, నాగయ్య, అనంతరామ్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎక్స్ ఎంపీపీ అశోక్, ఆల్ ఇండియా అంబేద్కర్ యూత్ సంఘం ఉప అధ్యక్షులు సంచుల ప్రవీణ్,మన్నే యాదగిరి, మన్నే ప్రమోద్, మన్నే పవన్ కుమార్, మన్నే కృష్ణ, మన్నే వేణు, మన్నే భాస్కర్, దళిత మేధావులు, కళాశాల విద్యార్థినులు, మరియు స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# రాజ్యాంగ విలువతలో మత సమరష్యం కాపాడుకోవాలి

**- సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం**




నర్సాపూర్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : రాజ్యాంగం స్ఫూర్తిగా మత సమరస్యలు పాటించాలని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. మల్లేశం అన్నారు. రాజ్యాంగం ఏమోదించునీ నేటికీ 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ భారత దేశంలో అలాంటి పరిస్థితులు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలు కాపాడాల్సింది పోయి, ఉదేశ్య పూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రభుత్వ పాలనా చేస్తున్నారని మండిపడారు. భారత దేశం బినత్వంలో ఎకత్వం గా ఉన్నపటికీ మతోన్మాద చర్యలు తీసుకుంటు దేశానికి నష్టం చేస్తుందని, రాజ్యాంగం ఉన్నా అన్నివిషాలు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఎస్సీల భూములు తీసుకోవడమేనా

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి సాయిలు**

సంగారెడ్డి,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : కొంత మంది వ్యక్తులు ఎస్సీల భూములు బలవంతంగా లాక్కోవడం ఏంటి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి సాయిలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి మండల్ పసల్వాది గ్రామపంచాయతీ పరిధిలో అనేక సంవత్సరాల నుండి ఎస్సీలు భూమిని సాగు చేసుకున్న సారవంతమైన ఎస్సీల భూములు బలవంతంగా రాష్ట్ర ప్రభుత్వం గుంజుకోవడమేంటని కొంతమంది నాయకులు ఎస్సీల నుండి అక్రమంగా కొనుగోలు చేసిన భూములు తిరిగి వాళ్ళకు అప్పజెప్పాలని ఆయన అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫసల్వాది గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఇంటింటికి తిరిగి విరివిగా విరాళాలు సేకరించిన సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి, సాయిలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మండల పరిధిలో ఫసల్వాది గ్రామపంచాయతీ గల దాదాపు 1950 నుండి ఇక్కడ ఎస్సీలు సారవంతమైన భూములు సాగు చేసుకుంటున్నారు సర్వే నెంబరు 559 గల 48 ఎకరాలు ఎస్సీలు ఒక వంద కుటుంబాలు ఇక్కడ సాగు చేసుకుంటున్నారు ఈ మధ్యకాలంలో ప్రభుత్వము ఎస్సీల భూములు తీసుకోవడం ఏంటని అన్నారు అభివృద్ధి అంటే ఎస్సీల భూములు తీసుకోవడమే నా, ఈ భూమి మీదనే జీవనోపాధి సాగిస్తున్న ఎస్సీల భూములు తీసుకోవద్దని ఆయన అన్నారు. ఈ భూముల జోలికి వస్తే ప్రభుత్వం పతనం తప్పదని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీల భూములు భూముల జోలికి రావద్దని అన్నారు. మేము అధికారం కోస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఎస్సీల భూములు గుంజుకోవడం లేవని అన్నారు. వెంటనే స్పందించి ఎస్సీల భూములు వెంటనే వారికి తిరిగి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం,యాదగిరి మాట్లాడుతూ సర్వేనెంబర్ 543 గల ఎస్సీల భూములు కొంతమంది నాయకులు అక్రమంగా ఎస్సీలను బెదిరించి 50 ఎకరాల భూమిని కొనుగోలు చేశారని అన్నారు వారికి నష్టపరిహారము ఇవ్వకుండా తూతూ మంత్రంగా నష్టపరిహారం ఇవ్వడం లేదని అన్నారు గ్రామంలో కొంతమంది నాయకులు ప్రజలను బెదిరించి బలవంత భూములు తీసుకోవడం ఏంటని అన్నారు. ఈ సర్వే నెంబర్ లో భూములు తీసుకున్న వ్యక్తి పైన చర్య తీసుకొని ఎస్సీలకు వెంటనే ఆ భూములను తిరిగి ఇవ్వాలని ఆయన అన్నారు. లేకపోతే ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు రజిత రాజు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టు ను రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు




కొండాపూర్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండలం గిర్మాపూర్ గురుకుల పాఠశాలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పర్యటించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ లు మాట్లాడుతూ విద్యార్థులతో పనులు చేపిస్తున్న పి ఈ టి జ్యోతి మేడం తక్షణమే సస్పెండ్ చేయాలి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం పురుగుల అన్నం ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని దీంతో విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. కూరగాయలు పుచ్చులు నాసిరకంగా ఉంటున్నాయని ఇటీవల విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందు నాణ్యమైన ఆహారం అందించాలని ధర్నా చేసిన పరిస్థితి ఏమాత్రం మారలేదని ఉడకని అన్నం పురుగుల తో ఉన్న కూరగాయలు పెట్టడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా నాణ్యమైన భోజనం అందించాలని నాసిరకం కూరగాయలు తెచ్చి పెడుతున్న కూరగాయల కాంట్రాక్టర్ వెంటనే రద్దు చేయాలని భోజనం తయారు. చేసే స్టీమ్ పాడై రోజులు గడుస్తున్న బాగు చేయడం లేదని వెంటనే బాగు చేయాలని విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు అందించాలని విద్యార్థులకు వండి పెట్టే ముందు హాస్టల్ సిబ్బంది భోజనాన్ని పరిశీలించాలని, సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలని నాసిరకం భోజనం పెట్టడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి గురుకుల పాఠశాల హాస్టళ్ళను ను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ఎలాంటి అవకాతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అర్జున్ ప్రవీణ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ మండలం లో పెద్ద చింతకుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మన ఊరులో పనుల జాతర చెట్లను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి అశోక్ గౌడ్ డీఆర్ఈవో శ్రీనివాసరావు ఏపీవో అంజిరెడ్డి వైస్ చైర్మన్ నయీముద్దీన్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ నాయకులు మన్సూర్ సుధాకర్ రెడ్డి గ్రామ సెక్రెటరీలు టి ఏ లు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

---

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



హత్నూర,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ రామాలయం సన్నిధానం అయ్యప్ప స్వాములు ఇరుముడితో మంగళవారం శబరిమల యాత్రకు బయలుదేరారు. 41 రోజులపాటు అయ్యప్ప మాల వేసుకుని ఉదయం సాయంత్రం నియమనిష్టాలతో అయ్యప్ప స్వామికి పూజించిన అయ్యప్ప స్వాములు స్వామివారిని దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరారు. దౌల్తాబాద్ శివాలయం నుండి కన్నయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప ఇరుముడి ధరించి అయ్యప్ప స్వాములు శబరిమల దర్శనానికి తరలి వెళ్లారు. ఈ ఇరుముడి పూజా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

---

# ప్రారంభమైన బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ



నర్సాపూర్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : శివ్వంపేట మండలంలోని బీజేపీ "బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, అశోక్ సాదుల, సుదర్శన్ గార్లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన శివ్వంపేట మండలంలోని భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమార్ గారు, ఓబీసీ మండల అధ్యక్షులు శివ రాములు గారు, సభ్యత్వ ఇంచార్జు సుధాకర్ గారు, శంకర్ గారు, బీజేపీ నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, రాములు, కృష్ణ, మహేష్, శ్రీనివాస్, సాగర్, అశోక్, నర్సింలు, ప్రసాద్, గణేష్, అభిలాష్, నరేష్, శ్రీకాంత్, పోచయ్య, మల్లేష్, శంకర్, విఠల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ సేవలు మరువలేనివి
- కులమత బేధాలు పక్కనపెట్టి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఉద్యోగులు తమ విధులు కర్తవ్యం గా భావించి నిష్టతో పని చేయాలి-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్చి త్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. "హమారా విధానం, సంవిధాన్ %-% హమారా స్వాభిమాన్" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కులమత బేధాలను పక్కన పెట్టి, దేశ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజ్యాంగంలోని పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. ఉద్యోగులు తమ విధులను కర్తవ్యంగా భావించి నిష్టతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

---

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ పీఠికను పఠనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ భారతదేశం లోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారత రాజ్యాంగాన్ని మొత్తం అవగాహన చేసుకోవాలంటే మొదటగా ఉన్న ప్రియాంబుల్ సరిపోతుంది. ఇంత గొప్ప రాజ్యాంగాన్ని ఈ మతోన్మాద శక్తులు రోజుకో పేజీ చొప్పున తీసివేస్తూ, వీరి పరిపాలనలో దళిత ఆదివాసి మైనార్టీ ప్రజలపై దాడులు , హత్యలు అత్యాచారాలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉన్నది. బహిరంగంగా రాజ్యాంగాన్ని మొక్కుతూ వెనుక నుండి రాజ్యాంగాన్ని మార్చి వారి యొక్క మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుంది దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కేసు కింద జైళ్లలోనిర్బంధిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా వారి అనియయులైన కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తీసివేయాలని ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేల ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేసి కోట్ల సంఖ్యలో నిరుద్యోగులను చేసింది. అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా హామీ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు రాజ్యాంగాన్ని కాపాడుకుందామని , పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు బస్వరాజ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ కెవిపిఎస్ నాయకులు శ్రీహరి నితిన్ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ధర్మ సమాజ్ పార్టీ కి అలిగే జీవన్ రాజీనామా



నారాయణఖేడ్,నవంబర్ 27 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో వ్యక్తిగత కారణాల దృష్ట్య ధర్మ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధన కోసం ఎంఆర్పీయస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వం లో వర్గీకరణ సాధన కై పోరాటం కొనసాగిస్తానని, మాదిగ, మాదిగ ఉపకులాల కు సామాజిక న్యాయం కోసం ఎంఆర్పీయస్ లో చేరుతున్నట్లు అలిగే జీవన్ ఒక ప్రకటన లో తెలిపారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com